# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
7-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 34

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# ఆపరేషన్ సిందూర్

పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత 'ఆపరేషన్ సిందూర్' పేరిట పీవోకేతో పాటు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ వైమానిక దాడులు జరిపింది. మొత్తం 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్టు వెల్లడించింది. ఈ దాడిలో పలువురు ఉగ్రవాదులు మృతి చెందగా మొత్తం 55 మందికి పైగా గాయపడ్డారు.పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని కోట్లి, ముజఫరాబాద్, పంజాబ్‌లోని బహవల్‌పూర్‌తో పాటు లాహోర్ లోని ఒక ప్రదేశంపై భారత్ క్షిపణి దాడులు జరిపింది.

## పాక్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ దాడి..

- పలువురు ఉగ్రవాదుల హతం
- బహవల్‌పూర్‌లో క్షిపణి దాడి దృశ్యం
- పహల్గాం దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో విరుచుకుపడిన భారత్ సైన్యం
- 9 ఉగ్ర శిబిరాలు ధ్వంసం
- 12 మంది ఉగ్రవాదులు హతం

ఈ సందర్భంగా 'ఎయిర్ టు సర్ఫేస్' మిస్సైళ్లను ప్రయోగించారు. దాడి అనంతరం 'న్యాయం జరిగింది.. జైహింద్' అంటూ భారత్ సైన్యం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఇవి సర్జికల్ స్ట్రైక్స్ కాదు. భారత భూభాగంనుంచే అత్యంత కచ్చితత్వంతో చేసిన దాడులని వెల్లడించింది. పహల్గాందాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని కాల్చి చంపి ఎందరో మహిళల నుదుటి సిందూరం తుడిచేసిన కారణంగానే ఆపరేషన్‌కు 'సిందూర్' అని నామకరణం చేశారు. మసూద్ అజర్, హాఫీజ్ సయీద్ ప్రధాన స్థావరాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది. భారత దాడి అనంతరం పాకిస్తాన్‌లో ఎమర్జెన్సీ ప్రకటించారు. విమానాశ్రయాలు మూసివేశారు. కాగా దాడులను ధృవీకరించిన పాకిస్తాన్ ప్రతీకార దాడులు చేస్తామంటూ ప్రకటించింది.

10లో





# జూబ్లీహిల్స్ లో సెక్స్ రాకెట్...

- " బూమ్ బూమ్ " పేరుతో దందా.
- విదేశీ యువతులతో వ్యభిచారం.
- సర్వీస్ అపార్ట్మెంట్ లో బిజినెస్.
- దాడి చేసి పట్టుకున్న పోలీసులు.
- నిర్వాహకుడు నాయక్ అరెస్టు

రాజధాని హైదరాబాద్ నగరం లోని జూబ్లీహిల్స్ లో " బూమ్ బూమ్ " పేరుతో ఓ ప్లాట్ లో నిర్వహిస్తున్న సెక్స్ రాకెట్ గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి పోలీసులు దాడులు చేశారు. థాయిలాండ్ యువతితో పాటు బంగ్లాదేశ్ యువతి చేత ఓ ముఠా వ్యభిచారం చేయిస్తోంది. సర్వీస్ అపార్ట్మెంట్ కేంద్రంగా ఈ ముఠా సెక్స్ రాకెట్ నడుపుతోంది. థాయిలాండ్, బంగ్లాదేశ్ నుంచి యువతులను రప్పించి సెక్స్ దందా చేస్తున్నారు. " బూమ్ బూమ్ పేరుతో " నాయక్ అనే నిర్వాహకుడు కష్టమర్లకు వల వేస్తున్నాడు.

తెలంగాణ బ్యూరో, క్రైమ్ మిర్రర్

రాజధాని హైదరాబాద్ నగరం లోని జూబ్లీహిల్స్ లో " బూమ్ బూమ్ " పేరుతో ఓ ప్లాట్ లో నిర్వహిస్తున్న సెక్స్ రాకెట్ గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి పోలీసులు దాడులు చేశారు. థాయిలాండ్ యువతితో పాటు బంగ్లాదేశ్ యువతి చేత ఓ ముఠా వ్యభిచారం చేయిస్తోంది. సర్వీస్ అపార్ట్మెంట్ కేంద్రంగా ఈ ముఠా సెక్స్ రాకెట్ నడుపుతోంది. థాయిలాండ్, బంగ్లాదేశ్ నుంచి యువతులను రప్పించి సెక్స్ దందా చేస్తున్నారు. " బూమ్ బూమ్ పేరుతో " నాయక్ అనే నిర్వాహకుడు కష్టమర్లకు వల వేస్తున్నాడు. ఈ క్రమంలో పోలీసులు జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 9 లోని సర్వీస్ అపార్ట్మెంట్ లో జరిపిన దాడిలో ఇద్దరు విదేశీ యువతులు పట్టుబడ్డారు. గత డిసెంబర్ లో బంగ్లాదేశ్ యువతి ( 23 ) అక్రమంగా సరిహద్దు దాటి వచ్చింది. అలాగే థాయిలాండ్ యువతి ( 30 ) ట్రావెల్ వీసా తో స్నేహితుడి కోసం వచ్చి చెన్నై మీదుగా

2లో

# కేసీఆర్ కుటుంబంలో చీలిక..!



- షర్మిల బాటలో కవిత..!
- కొత్త పార్టీ వైపు అడుగులు..!
- సొంతింటిపై కూడా ఎక్కుపెట్టినట్టు చెవులు కొరుక్కున్నారు.
- కవిత రియాక్షన్ చూస్తుంటే అవును..
- బీఆర్ఎస్‌కు పూడ్చలేని నష్టం జరుగుతుందనడం మాత్రం ఖాయం.
- త్వరలోనే తెలంగాణ రాజకీయాల్లో ఆమె ఒక సంచలనం..

2లో

# 'గాలి'కి ఏడేళ్ల జైలు

- గనుల అక్రమ తవ్వకాల కేసులో జనార్ధనరెడ్డికి శిక్ష
- శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకూ..
- గతంలో జైలులో ఉన్న కాలం శిక్షలో మినహాయింపు
- నిర్దోషులుగా మాజీమంత్రి సబితారెడ్డి, కృపానందం
- ఓఎంసీ కేసులో తీర్పు వెలువరించిన సీబీఐ కోర్టు

2లో



# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

2లో

## మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

- సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం
- అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి
- తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

# కేసీఆర్ కుటుంబంలో చీలిక..!


(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కేసీఆర్ కుటుంబంలో చీలక రాబోతోందా...? కల్వకుంట్ల కవిత వేరు కుంపటి పెట్టబోతున్నారా...? జగన్‌పై షర్మిల తిరుగుబావుటా ఎగరేసినట్టు... కవిత కూడా సొంత పార్టీపై బాణం ఎక్కుపెడుతున్నారా..? బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి.. సామాజిక తెలంగాణ పేరుతో కొత్త జెండా ఎత్తబోతున్నారా...? అంటే.. జరుగుతున్న పరిణామాలు, కవిత రియాక్షన్ చూస్తుంటే అవును అనేలానే ఉన్నాయి. త్వరలోనే తెలంగాణ రాజకీయాల్లో ఆమె ఒక సంచలనంగా మారుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు.కల్వకుంట్ల కవిత... కేసీఆర్ కూతురు. 2014-2019లో నిజామాబాద్ ఎంపీగా పనిచేశారు. ఆ తర్వాత ఘోర పరాజయం పొందారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఏటా బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తూ... బంగారు బతుకమ్మగా పేరుతెచ్చుకున్నారు. అప్పటి వరకు బాగానే ఉంది. ఆ తర్వాత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లారు. కొన్ని నెలలు జైలు జీవితం గడిపి... బెయిల్‌పై బయటకు వచ్చారామె. ఆ తర్వాత ఆమె తీరు మారింది. బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడిన దాఖలు లేవు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో కల్వకుంట్ల కుటుంబం పాల్గొనలేదు. కానీ కవిత మాత్రం కులగణనలో పాల్గొన్నారు. అంటే పార్టీకి, ఫ్యామిలీకి విరుద్దంగా స్టెప్ తీసుకున్నారామె అంతేకాదు అసెంబ్లీ సమావేశాల సమయంలోనూ పార్టీ నిర్ణయాలకు విరుద్దంగా వెళ్లారని వార్తలు వచ్చాయి.

ఇటీవల కవిత చేస్తున్న ప్రసంగాలు కూడా బీఆర్ఎస్‌కు నెగిటివ్‌గానే ఉన్నాయి. భౌగోళికంగా తెలంగాణ సాధించుకోగలిగాం కానీ సామాజిక తెలంగాణ సాధించలేకపోయామని ఆమె అంటున్నారు. అంటే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కూడా సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని కేసీఆర్‌ను కూడా ప్రశ్నిస్తున్నట్టే కదా అన్న చర్చ







జరుగుతోంది. ఆమె విమర్శల బాణం కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రమే కాదు సొంతింటిపై కూడా ఎక్కుపెట్టినట్టు చెవులు కొరుక్కున్నారు గులాబీ శ్రేణులు.

ఇదిలా ఉంటే ఈమధ్య కేసీఆర్‌కు ఆమె ఒక ఘాటు లేఖ రాశారట. ఈ లేఖ బీఆర్ఎస్‌లోనే కాదు కుల్వకుంట్ల కుటుంబంలో చిచ్చు రాజేసిందని సమాచారం. ఇంతకీ ఆ లేఖలో ఏముందంటే.? బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో సామాజిక న్యాయం, మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆ లేఖలో ప్రశ్నించారట కవిత. అలాగే సోదరుడు కేటీఆర్, సంతోష్‌రావుల వైఖరిని కూడా తప్పుబట్టారట. మహిళా నేతగా పార్టీ అధినేత కూతురిగా తనను అవమానాల పాలు చేస్తుంటే రాష్ట్రంలో సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించినట్టు సమాచారం. ఈ లేఖ కల్వకుంట్ల ఫ్యామిలీలో పెద్ద దుమారాన్నే రేపిందట.

లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్లొచ్చిన సమయంలో సోదరుడి కేటీఆర్ నుంచి గానీ సొంత పార్టీ నుంచి తనకు తగిన మద్దతు రాలేదని ఆమె రగిలిపోతున్నట్టు సమాచారం. అందుకే ఆమె బీఆర్ఎస్‌పై కూడా బాణం ఎక్కుపెడుతున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే సామాజిక తెలంగాణ పేరుతో కొత్త పార్టీ పెట్టొచ్చని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే బీఆర్ఎస్‌కు పూడ్చలేని నష్టం జరుగుతుందనడం మాత్రం ఖాయం. ఏపీలో జగన్, షర్మిల మధ్య గొడవలు జరిగాయి. అన్నతో విభేదించి కొత్త పార్టీ పెట్టుకున్నారు షర్మిల. ఆ తర్వాత తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. తెలంగాణ రాజకీయాల్లోనూ అదే రిపీట్ అవుతుందా? వైఎస్ కుటుంబం మాదిరే కల్వకుంట్ల ఫ్యామిలీ కూడా ముక్కలవబోతుందా? దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# జూబ్లీహిల్స్ లో సెక్స్ రాకెట్...

హైదరాబాద్ కు వచ్చింది. బ్యాంకాక్ లోని ఓ వ్యభిచార నిర్వాహకురాలి సూచనలతో నాయక్ అనే వ్యక్తి నడిపించే బూమ్ బూమ్ హౌస్ లో ఆమె వ్యభిచారం చేస్తోంది. దీంతో బంగ్లాదేశ్ నుంచి యువతిని తెచ్చిన ఏజెంట్, థాయిలాండ్ మహిళ, బ్రోతల్ హౌస్ నిర్వాహకుల మీద జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దందా నిర్వాహకుడు నాయక్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు యువతులను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచారం నేరమని, చట్ట విరుద్ధమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. కాగా నాయక్ ను రిమాండ్ కు తరలించినట్లు తెలుస్తోంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై తమకు ధైర్యంగా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# 'గాలి'కి ఏడేళ్ల జైలు

హైదరాబాద్: అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసులో న్యాయమూర్తి టి.రఘురాం మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు. 2009లో ఓఎంసీ అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, కేంద్రం అనుమతించింది. సీబీఐ ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా పలు పిటిషన్‌లు దాఖలు కాగా చివరికి సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. 2011లో మొదటి అభియోగ పత్రం దాఖలు చేయగా, అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని నిందితురాలిగా, గాలి జనార్ధనరెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్‌ను, నాటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చుతూ అనుబంధ అభియోగ పత్రాలు దాఖలు చేసింది. 2009లో నమోదైన కేసులో కోర్టు కేసులు, డిశ్చార్జి పిటిషన్‌లు, హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లతో అడుగడుగునా జాప్యం జరుగుతూ వచ్చింది. సుప్రీం కోర్టు ఈ కేసు విచారణను పర్యవేక్షిస్తూ గడువును పొడిగిస్తూ వచ్చింది. చివరికి ఈ నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని గడువు విధించడంతో గత నెల 28న వాదనలు ముగించిన సీబీఐ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. 4 అభియోగ పత్రాల్లోనూ కలిపి సీబీఐ 9 మందిని నిందితులుగా చేర్చింది. విచారణ దశలోనే లింగారెడ్డి మృతి చెందగా, శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేస్తూ 2022 నవంబరులో తీర్పు వెలువరించింది. మిగిలినవారిలో నలుగురికి జైలు శిక్ష విధించగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది.కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సరిహద్దుల వివాదం, అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు చేయడానికి సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అనంతపురం సరిహద్దుల్లో బళ్లారి రిజర్వుడు ఫారెస్ట్‌లో ఓఎంసీ, బళ్లారి ఐరన్ ఓర్ ప్రైవేట్ లిమిటెడ్‌ల అక్రమ మైనింగ్‌తోపాటు రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదంపై దర్యాప్తు చేయడానికి కేసు నమోదు చేసింది. సీబీఐ దర్యాప్తు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 467ను సవాలు చేస్తూ ఓఎంసీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి సీబీఐ దర్యాప్తును రద్దు చేశారు. తరువాత సీబీఐ దాఖలు చేసిన అప్పీలుపై విచారించిన ధర్మాసనం 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలిపివేసింది. అయితే అక్రమ మైనింగ్‌కే దర్యాప్తును పరిమితం చేసింది. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ సరిహద్దుల వివాదాన్ని తేల్చేదాకా దాని జోలికి వెళ్లరాదని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రకారం అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు పూర్తి చేసింది.

# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ-ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కవిక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు- ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు-, తర్వాత 8.29 లక్షల కోట్లు- అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు సూటి మనిషి

హైదరాబాద్,మే6(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది.



బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు.

వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మిస్‌వరల్డ్ పోటీలపై హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వర్లడ్ సీఈవో జూలియా, మిస్‌ఇండియా వరల్డ్ నందిని గుప్తా, పటేల్ రమేశ్ రెడ్డి, జయేశ్ రంజన్, సోనూసూద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్‌కి వేదిక అన్న ఆయన.. మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు. పర్యాటకశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆహారం, సంస్కృతి, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేయనున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశం. అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలి. వీవీఐపీల కోసమే అందాల పోటీలు అనే అభిప్రాయం లేకుండా



సామాన్యులు సైతం హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జయేశ్ రంజన్ సూచించారు.ఇండియా మిస్ వరల్డ్ 2025 పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా తనను హైదరాబాద్ బిర్యానీ, ఇరానీ చాయ్ కట్టి పడేశాయని తెలిపారు. తనకు తెలంగాణ ఎంతగానో నచ్చిందని, ఇక్కడ గొప్ప చరిత్ర ఉందని కొనియాడారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీతో ఫాస్ట్ గా డెవలప్ అవుతున్న సిటీ- హైదరాబాద్ అని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన నందిని గుప్తా.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలుసుకుని సంబురపడ్డారు. ఇప్పటికే తెలంగాణలోని పలు చారిత్రక కట్టడాలు, ఆలయాలు, పర్యాటక స్థలాలను సందర్శించారు. పోచంపల్లి హ్యాండ్లూమ్స్ తనకు ఎంతో నచ్చాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. యాంగస్ట్ స్టేట్ అయినా కూడా ఇక్కడ హాస్పటాలిటీ బాగుందని కొనియాడారు. 'అందరికీ నమస్కారం.. తెలంగాణకు తప్పకుండా రండి..' అంటూ తెలుగులో మాట్లాడారు నందిని గుప్తా. తెలంగాణ గురించి మాట్లాడిన ప్రతిసారి తనకు గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, అభివృద్ధి ఎంతో గొప్పగా ఉంటాయన్నారు.

## మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

### నష్టాల నుంచి అధిగమించేందుకు చర్యలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ- గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

# నగరంలో మరోమారు హైడ్రా దాడులు

### గచ్చిబౌలీ సంధ్యాకన్వెన్షన్‌లో కూల్చివేతలు

### మైలార్‌దేవ్ పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల పక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.



## పెళ్లైన సంతోషం కూడా లేకుండా నన్ను బాధపెడుతున్నారు: బర్రెలక్క

### సోషల్ మీడియా ట్రోల్స్‌పై బర్రెలక్క తీవ్ర ఆవేదన

### ముఖ్యంగా తన పెళ్లి గురించి ట్రోల్స్ చేస్తున్నారని కంటతడి

### ట్రోల్స్ భయంతోనే త్వరగా పెళ్లి చేసుకున్నానని వెల్లడి

తెలుగు రాష్ట్రాల్లో బర్రెలక్కగా పరిచయమైన కర్నె శిరీష మరోసారి వార్తల్లో నిలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్‌కర్నూలు జిల్లా కొల్హాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అందరి దృష్టిని ఆకర్షించిన ఆమె, తాజాగా తనపై వస్తున్న సోషల్ మీడియా ట్రోల్స్‌పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె విడుదల చేసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి తనపై నిరంతరంగా ట్రోల్స్ వస్తున్నాయని శిరీష వాపోయారు. ఇటీవల జరిగిన తన వివాహం గురించి కూడా అసభ్యకరంగా ట్రోల్స్ చేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. "నేను చేసిన తప్పేంటి? నన్ను ఎందుకు ఇంతలా వేధిస్తున్నారు?" అంటూ వీడియోలో ఆమె ప్రశ్నించారు. తనకు ముఖపరిచయం లేని వ్యక్తులు కూడా తన స్నేహితులమని చెప్పుకుని మోసాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీఎంగా కొనసాగే హక్కు లేదు

### రేవంత్ తక్షణమే తప్పుకోవాలి: జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట, (క్రైమ్ మిర్రర్):** రేవంత్ రెడ్డి ఒక్క క్షణం కూడా సీఎం గా కొనసాగేందుకు అర్హత లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఆయన తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ తొలి నుంచీ చెబుతోన్న విషయం నేడు నిజమవుతుందన్నదని స్పష్టమైందన్నారు. ఓనమాలు రాని వాడిలా పదో తరగతి చదివినట్లున్నది రేవంత్ తీరని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి ఎటువంటి ముప్పు లేదని, కానీ రేవంత్ పరిపాలనకు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో అప్పులనుంచి తెలంగాణ రాష్ట్రానికి రెండున్నర లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, కానీ రేవంత్ పాలనలో రాష్ట్ర ఆదాయం తగ్గిపోగా, మంత్రుల ఆదాయం మాత్రం పెరిగిందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. సీఎం పదవి కోసం మంత్రులు పోటీ- పడి సంపాదనలో మునిగిపోతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి హామీలను తప్పించుకునేందుకు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. సీఎం మాట్లాడిన ప్రతి అక్షరం అబద్ధమని, ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే అని అన్నారు. మాది వందేళ్ళ చరిత్ర, అపార పరిపాలనా అనుభవం. ఒక్క సంవత్సరం మంత్రులు కడుపు కట్టు-కుంటే అన్ని హామీలు అమలయ్యేవని సూచించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు బజార్లో పెట్టారని ఆరోపిస్తూ, రాష్ట్ర మానాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ వాసికి ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

### హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, (క్రైమ్ మిర్రర్):** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు- కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు.

# అందాల పోటీలపై విమర్శలు

### కొట్టి పారేసిన మంత్రి జూపల్లి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఇప్పడిప్పడే గాడిలో పడుతోంది



### ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం

### అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం

### ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు

### ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ఎడిటోరియల్



# మితవాదానికి మరో ఓటమి

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గమనించుకుంటున్నారో లేదో గానీ ప్రపంచంలో ఎక్కడ ఎన్ని కలు జరిగినా ఆయన చర్చనీయాంశం అవుతున్నారు. గెలుపోటముల్ని ప్రభావితం చేస్తున్నారు. ఇటీవల కెనడా ఎన్నికల్లో ట్రంప్ పట్ల మెతకగా వ్యవహరించిన కన్సర్వేటివ్‌లు ఓటమిపాలై, ఊహించని రీతిలో అధికార లిబరల్ పార్టీ గెలుపొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోనూ అదే జరిగింది. అచ్చం ట్రంప్ విధానాలనే అనుకరిస్తూ ఆస్ట్రేలియా ఎన్నికల్లో తిరుగులేని గెలుపు సాధించాలనుకున్న విపక్ష కన్సర్వేటివ్ పార్టీ అపజయాన్ని మూటకట్టుకోవటమే కాదు... ఆ పార్టీ గెలిస్తే ప్రధాని అవుతారనుకున్న నాయకుడు పీటర్ డటన్ సైతం ఓటమి పాలయ్యారు. 2004 తర్వాత వరసగా రెండోసారి కూడా అధికారం నిలబెట్టుకున్న పార్టీగా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ చరిత్ర సృష్టించింది. ఇక సింగపూర్‌లో ఎప్పటిలా పద్నాలుగోసారి సైతం అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) తిరిగి అధికారంలోకి రావటం వింతేమీ కాదుగానీ... ఆ పార్టీ నేత, ప్రధాని లారెన్స్ వాంగ్ ప్రచారసభల్లో ట్రంప్‌పై రణభేరి మోగించారు. అమెరికా విధించిన సుంకా లకు ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించారు. అసలు అమెరికాకు సింగపూర్ నుంచి ఎగుమతులు చేసేదే లేదని స్పష్టం చేశారు. 97 స్థానాలున్న సభలో ఆ పార్టీ 87 స్థానాలు గెల్చుకోవటం గతంలో కూడా జరిగినా ఈసారి వోటు శాతాన్ని సైతం 66.57కి పెంచుకుని చరిత్ర సృష్టించింది. ఇక రుమేనియాలో మాత్రం ట్రంప్‌ను తలకెత్తుకున్న తీవ్ర మితవాదపక్షం అలయెన్స్ ఫర్ ది యూనిటీ ఆఫ్ రుమేనియన్స్ (ఏయూఆర్) నాయకుడు జార్జి సైమన్ తొలి రౌండ్‌లో గెలుపొందారు. ఈ నెల 18న జరగబోయే రెండో రౌండ్ ఎన్నికల్లో సైతం ఆయనదే విజయమన్న అంచనాలున్నాయి. వచ్చే సెప్టెంబర్‌లో ఎన్నికలు జరగబోయే నార్వేలో కూడా ట్రంప్ ప్రభావం కనబడుతోంది. అక్కడి అధి కార లేబర్ పార్టీకి ఓటమి తప్పదని జనవరిలో వివిధ సర్వేలు ప్రకటించగా, ఆ మరుసటి నెలకల్లా అంతా మారిపోయింది. ఇప్పుడు లేబర్ పార్టీయే గెలుపుగుర్రంగా కనబడుతోంది.కరోనా దాపురించినప్పటి నుంచీ ఆస్ట్రేలియా ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ముఖ్యంగా మూడేళ్లుగా ఆ దేశంలో ఉత్పాదకత తీవ్రంగా దెబ్బతింది. ద్రవ్యోల్బణం పెరిగింది. దాన్ని తగ్గించటానికి ఆస్ట్రేలియా రిజర్వ్‌బ్యాంక్ 13 సార్లు వడ్డీరేట్లు పెంచింది. ఫలితం లేకపోగా అధిక ధరల కారణంగా కొనుగోళ్లు ఆగిపోయి గృహనిర్మాణ రంగం పడకేసింది. వీటన్నిటి వల్ల జీవన ప్రమాణాలు పడిపోయాయి.

ఇవన్నీ చూసి తదుపరి ఎన్నికల్లో తమదే విజయమని కన్సర్వే టివ్ పార్టీ కలలుగంది. అమెరికాలో ట్రంప్‌కు పెరుగుతున్న మద్దతు చూసి అదే తరహా ప్రకటనలు చేసి ఆ పార్టీ నాయకుడు డటన్ మొదట్లో వోటర్ల మెప్పు పొందినమాట వాస్తవం. ప్రభుత్వ రంగంలో 40,000 ఉద్యోగాలు రద్దుచేస్తామని, వలసల విషయంలో కఠినంగా వుంటామని, ఉదార వాద విధానాలైన భిన్నత్వం, అందరినీ కలుపుకొనిపోవటం వగైరాలకు కాలం చెల్లిందని ఆయన పదే పదే ప్రకటించారు.

ఆస్ట్రేలియా మొదటి నుంచీ అమెరికా మిత్ర దేశమే. అయినా ట్రంప్ ఏమాత్రం కనికరించలేదు. అందరితోపాటు ఆస్ట్రేలియాపైనా భారీయెత్తున సుంకాలు పెంచుతా మని ప్రకటించారు. ఇవింకా అమల్లోకి రాకపోయినా అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం కారణంగా అసలే అంతంతమాత్రంగా వున్న ఆర్థిక వ్యవస్థ మరింత అనిశ్చితిలోకి పోయింది.

ఈ దశలో డటన్ తనకు ట్రంప్‌తో వున్న వ్యక్తిగత సాన్నిహిత్యం వల్ల ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థను సునాయాసంగా గట్టెక్కిస్తానని హామీ ఇచ్చారు. కానీ ట్రంప్ దూకుడు కారణంగా స్టాక్ మార్కెట్లన్నీ బోల్తా కొట్టడంతో డటన్‌కు దిక్కుతోచలేదు. దాంతో ట్రంప్ ప్రస్తావన మానుకున్నారు. కానీ అప్పటికే జరగా ల్సిన నష్టం జరిగిపోయింది. జనం లేబర్ పార్టీకే వోటేయాలన్న నిర్ణయానికొచ్చారు.

సింగపూర్ సైతం ఆర్థిక అస్థిరతలో కొట్టుమిట్టాడుతోంది. అసలే వాణిజ్యం దెబ్బతిని వుండగా ట్రంప్ అధిక సుంకాల ప్రకటన మరింత దెబ్బ తీసింది. ఆస్ట్రేలియా మాదిరే ఆ దేశంలోనూ పౌరులకు సొంతిళ్లు సమకూర్చుకోవటం సమస్యగా మారింది. పెరిగిన ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం, ఉద్యో గాలు కోల్పోతామన్న భయాందోళనలు ప్రజల్ని వణికిస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అంచనాల కన్నా జీడీపీ చాలా తగ్గి 3.8 శాతానికొచ్చింది.

వచ్చే త్రైమాసికంలో అది 2 శాతం మించక పోవచ్చు. ట్రంప్ సుంకాల బెదిరింపు సరేసరి. అందుకే ఈ అనిశ్చితిలో పాలకపక్షాన్నే మరోసారి గెలిపించటం ఉత్తమమన్న నిర్ణయానికొచ్చారు. కనుకనే పీఏపీ వోట్ల శాతం 61.2 నుంచి 65.67కి పెరి గింది. సింగపూర్ ఎన్నికల్ని విదేశీ మదుపుదార్లు, అంతర్జాతీయ మీడియా, వివిధ దేశాల ప్రభుత్వాలు శ్రద్ధగా గమనించాయి. ఈ అయిదేళ్లూ సింగపూర్ ఎదుర్కొన్న సమస్యలు అలాంటివి మరి.


ఏతావతా ఇప్పటికి ఒక్క రుమేనియా మినహాయించి ట్రంప్‌ను చూసి వాతలు పెట్టుకుంటున్న నాయకులంతా ఊహించని ఓటమితో ఖంగుతింటున్నారు. నిరుడంతా మితవాద పక్షాలు ఎక్కడి కక్కడ విజయం సాధించగా, ప్రస్తుతం ఆ

**యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి.**

ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి.

ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం

అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా



# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడివడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మోహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల

మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది.

పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి

సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు.

పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.

## మనసుకవి ఆచార్య ఆత్రేయ

### నేడు జయంతి సందర్భంగా నివాళి

విజయవాడ,మే6(ఆర్‌ఎన్‌ఎ): ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ.

సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ

రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి




ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా

వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు. తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, చెక్కులను లబ్ధిదారులకు

# అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నకిరేకల్, కేతేపల్లి,కట్టంగూర్, నార్కెట్పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన 300 లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను,543 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కల్యాణ లక్ష్మీ దరఖాస్తు పెట్టుకోవాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సి ఉండేదని నేటి ప్రజా పాలన లో ఆ అవసరం లేకుండా నేరుగా ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు పెట్టుకుంటే సరిపోతుందన్నారు.గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.ప్రజలకు మనం సేవకుడిగా ఉండాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు.నియోజకవర్గంకి 3500 మంజూరు కావడం జరిగింది, అర్హత కలిగిన వారికే ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. నకిరేకల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి,చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, చిట్యాల ఎమ్మార్వో జి కృష్ణనాయక్, చిట్యాల మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకన్న,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, చిట్యాల పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,నాయకులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్చార్జీ, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి





గండిపేట్(క్రైం మిర్రర్): నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్చార్జీ, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి అన్నారు. మైలార్దేవ్పల్లి డివిజన్%-%1 అధ్యక్షులుగా గోదా పాండుయాదవ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అందరిని సమానంగా చూస్తు వారికి పదవులు అప్పగిస్తు ప్రొత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గోదా పాండుయాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతతో పార్టీకి పని చేస్తూ ప్రజలకు అండగా ఉంటానన్నారు. క్రమశిక్షణతో పని చేసి డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడికె జనార్ధన్, రావుల భాస్కర్, సంతుగౌడ్, శ్రీకాంత్రెడ్డి, బబ్లు, బొమ్మరాజు నర్సింహ్మా, వి.లక్ష్మీ, మధుసూధన్రెడ్డి, గోపాల్నాయక్, ప్రభుదాస్, రమేష్, మహ్మద్ , కురుమూర్తి, శంకర్రెడ్డి, రామారావు, సుభాష్, శివ, సంజయ్, సదానంద్, లోకేష్, విశాల్, రమేష్, ఉమాకాంత్, సతీష్, శంకర్, మల్లికార్జున్, నర్సింగ్, యాదగిరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

### కోదాడ పట్టణ సిఐ శివశంకర్

**కోదాడ మే 06 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులపై వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కోదాడ పట్టన సీఐ శివశంకర్ సూచించారు. మంగళవారం కోదాడ పట్టణంలోనే ఖమ్మం క్రాస్ రోడ్ రంగా థియేటర్ సెంటర్ వద్ద మైనర్ కు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదాలు బాధ్యులు అని అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు గమనించి పోలీస్ వారికి సహకరించండి మైనర్లకు ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా వాహనాలు ఇవ్వద్దని చెప్పారు వాహనాలను స్టేషన్ లో ఉంచి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్**

18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని,మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు కోదాడ పట్టణ సీఐ శివశంకర్ కౌన్సిలింగ్ ఇచ్చారు.పిల్లల పట్ల ఇష్టాలుంటే చదువులో మెరుగ్గా రాణించే విధంగా చూడాలని సూచించారు. ఇప్పటికే మైనర్ డ్రైవింగ్ పై దృష్టి సారించామని,ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్,పోలీస్ సిబ్బంది వాహన చోదకులు పాల్గొన్నారు.

# అల్కాపూర్ టౌన్షిప్లో ధాన్వి మల్టీ స్పెషాలిటీ హెల్త్ డయాగ్నిక్ సెంటర్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా హజరైన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 25లో ధాన్వి మల్టీ స్పెషాలిటీ హెల్త్ డయాగ్నిక్ సెంటర్ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్రెడ్డి, కొండకళ్ల రామకృష్ణారెడ్డి, యాంకర్ శివారెడ్డి, ధాన్వి హెల్త్ సెంటర్ సీఈవో శ్రీనివాస్రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్రెడ్డి, భారతీయ జనతా పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు బి.రవికాంత్రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరు బీరప్ప, డి.రాజేష్, పాకపనాటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ వందననాగేష్, మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు జైలక్ష్మీ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.ఇందిరా, నీలెస్ దొబ్బె, అల్కాపూర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# బాప్టిస్ట్ చర్చిలో వేసవి బైబిల్ తరగతులను ప్రారంభించిన కోదాడ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ యునైటెడ్ యేసయ్య

**కోదాడ మే 06 క్రైమ్ మిర్రర్ కోదాడ :** స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆరు రోజుల వేసవి బైబిల్ తరగతులను యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి తరుగతులను పిల్లలకు వేసవి విడుపుగాను, ఆధ్యాత్మిక విషయాల్లో బోధిస్తూ ఆటలు పాటలతో ఉల్లాసంగా గడపటానికి ఎంతో దోహదపడతాయని పిల్లలు శారరకంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తాయి అని ఆయన అన్నారు. వారు ప్రత్యేకమైన ప్రార్థన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రత్యేక తరగతులకు ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ క్రిస్టియన్ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య. మాజీ చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు ఏనోసు రమ్యశ్రీ పావని సరిత ప్రజ్వలిత మల్లిక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక తరగతులకు శ్యాంబాబు కోటయ్య జగ్గు నాయక్ సుధా స్టీఫెన్ శీభాషాలని విద్యార్థులకు, వారికి కావలసిన భోజనాది కార్యాలను ఏర్పాటు పిల్లలను ప్రోత్సహించారు.

# రహదారి మూసి ప్రహారీ ఏర్పాటు చేసిన గోడను కూల్చివేసిన హైడ్రా అధికారులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్





ఇందిరాగాంధీ సోసైటీలో రోడ్డు ఆక్రమించి చేపట్టిన భారీ ప్రహారీ గోడను హైడ్రా అధికారులు వ ు ం గ ళ వా ర ం కూల్చివేశారు. సోసైటీకి వెళ్లేందుకు ఉన్న ఏకైక దారిని మూసి వేసి అక్రమంగా ప్రహారీని నిర్మించడంతో హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం హైడ్రా అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య గోడను కూల్చివేసి ప్రజలకు రహదారిని అధికారులు అందుబాటులోకి తెచ్చారు. అధికారులు గోడను కూల్చే సమయంలో ఇది మా స్థలం అంటూ కొందరూ హైడ్రా అధికారులను అడుకునే ప్రయత్నం చేశారు. దీంతో వాగ్వాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలంలోనే ఉన్న పోలీసులు వారిని పక్కకు జరిపించి కూల్చివేతను కొనసాగించారు. దీంతో ఇందిరాగాంధీ సోసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### రోడ్లపై చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలి

### రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్

గండిపేట్(క్రైం మిర్రర్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలు, జవాన్సు, ఏఎంవోహెచ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రోడ్లన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్త లేకుండా చూడాలన్నారు. మాల్స్, దుకాణాలు, టీషాపులు తదితర వాటి ముందు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఈ నెల 23వ తేదీ నుంచి ప్రణవ భక్త సమాజం శతాబ్ధి ఉత్సవాలు

గండిపేట్(క్రైం మిర్రర్): అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ ప్రణవ భక్త సమాజం శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం హైదర్‌గూడ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు సమాజం అ్యధ్యక్షులు మోంద్ర నర్సింహ్మా తెలిపారు. ప్రణవ భక్త సమాజం ఆవిర్భావించి 105 సంవత్సరాలు పూర్కె_యా్యయన్నారు. ఈ సందర్భంగా పంచోత్తర శత జయంతి మహొూత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. లోక కళ్యాణం కోసం, దేశ భద్రత కోసం నిత్యం హొూమాలు, వేదపండితులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను, ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భజన మండలి ప్రతినిధులను, ప్రమిక పండితులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ శతాబ్ధి ఉత్సవాలలో ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో కృత్రిమ మేధస్సులో కోర్సులపై ప్రాజెక్టు నివేధిక



గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మా గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం కృత్రిమ మేధస్సులో ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల కోసం మైనర్ డిగ్రీ కోర్సును అందించారు. మొత్తం 46 మంది విద్యార్థులు తమ తుది ప్రాజెక్టు నివేధికలను అందించారు. మెకాట్రానిక్స్ 13, ఈసీఈ 8, ఈఈఈ 6, మెకానికల్ 4, సివిల్ 2, ఎంఎంఈ 1, సీఎస్‌బీఎస్ 1, ఐటీ 11 విద్యార్థులు డిగ్రీ పొందబోతున్నారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ హెచ్ఓడి సి.ఆర్.కె.రెడ్డి, వేదవతి, ముస్రత్ సుల్తానా, సత్య, శేఖర్, వర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మహిళ అదృశ్యం కావడం జరిగింది పోలీసులు తెలిపిన వివరాల మేరకు చంద్రపురి కాలనీలో నివాసం ఉంటున్న మొహబుబి (వయస్సు 52) మహిళ మే 4 తేదీ ఆదివారం రాత్రి వెళ్ళిపోయింది ఆమె మానసిక స్థితి తో బాధపడుతుందని ఆమె కోసం బంధువుల ఇంట్లో వారి ఇంట్లో వాళ్లు వెతకడం జరిగింది ఆచూకీ తెలియకపోవడంతో అదే రోజు భర్త షేక్ కరిముల్లా చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై 2 అమీన్ తెలియజేశారు

## ఘనంగా మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



కూకట్ పల్లి,మే 06 (క్రైమ్ మిర్రర్) : శేరీలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల విష్ణు, రఘు గౌడ్, ఎస్పీ పరశురామ్, శంకర్రావు, పంతం వెంకటేశ్వర్లు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సబితాఇంద్రారెడ్డి నిర్ధోషిగా సీబీఐ కోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయం

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్



గండిపేట్(క్రైం మిర్రర్): ఓఎంసీ కేసులో కడిగిన ముత్యంల మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి నిర్ధోషిగా సీబీఐ కోర్టు తీర్పు ఇవ్వడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబుల్‌రెడ్డినగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అధ్యక్షతన మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శాస్త్రి పురం కంటెస్టెంట్ కార్పొరేటర్ ఏర్వ సరిత మహేష్ నేత, ముఖిద్‌చాంద్, రమేష్‌ముదిరాజ్, నోముల రాముయాదవ్, రాజేష్‌యాదవ్, లక్ష్మీ, సోమ శ్రీనివాస్‌గుప్తా, చిరంజీవి, రాజు, ఏర్వ మహేష్ నేత, శ్రీకాంత్‌రెడ్డి, కొంపలి జగదీష్ నేత, అశోక్‌కుమార్, సునీల్, భాస్కర్ నేత, వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, కార్తీక్, బి.రవి,రాజ్‌కుమార్, అరుణరెడ్డి, సింహాద్రి, సన్నీ, శివ, రిషి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ సంస్థాగత ఎన్నికల సమావేశం

**సంస్థాన్ నారాయణపుర్ మే 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం పార్టీ సంస్థ గతంగా బలోపేతం చేయడానికి మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ పరిశీలకులు రాపోలు నరసింహ,అలాగే బడుగు లక్ష్మయ్య విచ్చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గ జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. 11 మందితో ఆడ్ హక్ కమిటీలను ఏర్పాటు చేశామని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, కుందారపు యాదయ్య, నరి నరసింహ, బొల్లెపల్లి భగవంతు,బొడ్డుపల్లి అంజయ్య, డాక్టర్ వెంకటేశం, ముత్యాల బిక్షపతి, దుబ్బాక స్వామి, వావిళ్ళ సత్తయ్య, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ ఎం.గిరిజా ప్రియదర్శి గారి అకాల మరణం బాధాకరం

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ మే 06 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ:- మంగళవారం నాడు కోదాడ కోర్టులో న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జస్టిస్ గిరిజా ప్రియదర్శిని గారి మరణానికి సంతాపం తెలిపి,చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ఎంజీ ప్రియదర్శి గారి అకాలమరణం న్యాయ రంగానికి తీరని లోటు అన్నారు. ఆమె విశాఖ జిల్లా లో జన్మించి,పెండ్లి తర్వాత లా డిగ్రీ చేసిందని,న్యాయవాదిగా నమోదు చేసుకొని, జిల్లా న్యాయమూర్తిగా ఎంపికైనారన్నారు.జిల్లా న్యాయమూర్తి గా వివిధ జిల్లాల్లో ఎనలేని సేవలందించారన్నారు. సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందుబాటులోకి తేవడంలో స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో తనదైన ముద్ర వేసారన్నారు. ఆమె హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందిన అనతికాలంలోనే న్యాయ రంగానికి గర్వకారణంగా నిలిచారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆన్లైన్లో కేసులు విని,తీర్పులిచ్చారన్నారు. ఆమె అకాల మరణం వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.గౌరవ న్యాయమూర్తిగా ఆమె చేసిన సేవలు,ఆమె తీర్పులు న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని బలపరిచినవే కాక, సమాజంపై సానుకూల ప్రభావం చూపినవిగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా కోదాడ బార్



అసోసియేషన్ తరపున ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆమె న్యాయ సేవలు చిరస్మరణీయమవుతాయని, న్యాయవాదుల హృదయాల్లో ఆమె స్మరణ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరావు,సీనియర్ న్యాయవాదులు పాలేటి నాగేశ్వరరావు, సాధు శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,%హుం% చలం,నవీన్,కె మురళి,ధనలక్ష్మి, %ంని% రహీం,బి.గోవర్ధన్,దొడ్డ శ్రీధర్,హేమలత,యశ్వంత్ రామారావు, నాళం.రాజన్న,తాటి మురళి,%ఎం%.రియాజ్,పాషా,నాగరాజు,శరత్ కుమార్,నాగుల్ మీరా, కోదండపాని పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

## వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని మసీదుగూడెం, పెద్ద కొండూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు కాటపల్లి నవీన్ గౌడ్, బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండి గౌస్ ఖాన్, గ్రామాల రైతులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణం

## డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఇన్చార్జీలు పులి అనిల్, ధన్వంతి, అండెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంస్థ గత పార్టీ కమిటీలను టిపిసిసి నిర్వహిస్తుందని అన్నారు. పార్టీలో అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 20 వరకు అన్ని కమిటీలు పూర్తి అవుతాయని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పి కొట్టాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాట్రోత్ శ్రీనివాస్ నాయక్, నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వీరమల్ల భానుమతి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా, బుజ్జి నాయక్, జక్క జంగారెడ్డి, చెన్నగొని అంజయ్య గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బక్క శ్రీనాథ్, ఊదరి నరసింహ, ఢిల్లీ చంద్రకళ, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, చౌటుప్పల్, నారాయణపురం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు...
## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు తంగడపల్లి, లక్కారం, లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం గ్రామాలకు చెందిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 11 చెక్కులను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనారోగ్యాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులు సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల కన్వీనర్ పబ్బు రాజు గౌడ్, మాజీ జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బొంగు జంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు కోయ్యడ సైదులు గౌడ్, బాబా షరీఫ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, హన్ను బాయ్, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్ గౌడ్, ఊదరి నరసింహ, బండమీద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివాళా తీసింది తెలంగాణ కాదు..కాంగ్రెస్

## నెలకు 20వేల కోట్ల ఆదాయం వస్తున్నా అదుపు లేదు

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఈటెల రాజేందర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటు-న్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు- చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ



రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ (ఊశషశశె శిశస) అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, -టె-లిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు-, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు- లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు-. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023-24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు-.. 2023-24లో రూ.20వేల కోట్లు- ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని ఈటల రాజేందర్ వివరించారు.

## హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

### హైదరాబాద్‌లోని పలుప్రాంతాల్లో నిర్వహణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు. ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే.



## పహల్గామ్ దాడి..మోడీకి ముందే తెలుసు

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు

### ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు


**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేందప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా

## మెట్టు మార్గంలో మరిన్ని సౌకర్యాలు

### టోకెన్లు ఇచ్చే కౌంటర్లు పెంచుతాం

### టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయందృష్టికి వచ్చిన నేపథ్యంలో.. తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి మంగళవారం కాలినడక మార్గంలో పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. శ్రీవారి మెట్టు మార్గంలో దర్శనానికి సంబంధించి టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుంచి సరైన సహకారం లేదనే విషయం బోర్డు దృష్టికి వచ్చిందన్నారు. తితిదే కల్పిస్తోన్న సౌకర్యాలను ఆటోవాలాలు తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. శ్రీవారి మెట్టు- మార్గంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించి.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడం, టోకెన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇదిలావుంటే తిరుమలలో బుధవారం తితిదే పాలకమండలి అత్యవసరంగా సమావేశం కానుంది. ఉదయం 11గంటలకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి బోర్డు తీర్మానాలు చేయనుంది.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188




# క్రెడిట్ కార్డు మినిమమ్ డ్యూ కడుతున్నారా?
# లాభనష్టాల మాటేంటి?

ఒకప్పుడు ఏదైనా కొనాలంటే డబ్బులు చేతిలో ఉంటేనే సాధ్యం. కానీ, రోజులు మారాయి. పరిస్థితులూ మారాయి. క్రెడిట్‌కార్డులు (%జతీవసఱ్ ఝతీసం%) అందుబాటులోకి వచ్చాయి. దీంతో క్షణాల్లో అప్పు పుడుతోంది. వాటితో కావాల్సిన వస్తువులను కొనుగోలు చేయడం సులువైపోయింది. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా క్రెడిట్ కార్డు చేతిలో ఉంటే చాలు.. కావాల్సినంత షాపింగ్ చేయొచ్చు. ఇంతవరకు బాగానే ఉంది. మరి బిల్లు మాటేంటి? చేతిలో డబ్బులున్నా క్రెడిట్ కార్డు వినియోగించి.. బిల్లొచ్చాక చెల్లించేవారు కొందరైతే.. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా క్రెడిట్ కార్డును ఎడాపెడా వాడేసి తర్వాత నిట్టూర్చేవారు ఇంకొందరు. దీంతో చేసేది లేక 'మినిమమ్ బిల్లు' చెల్లించి తాత్కాలిక ఊరట పొందుతుంటారు. ఇలా చేయడం వల్ల జరిగే లాభనష్టాలను చర్చిద్దాం.క్రెడిట్ కార్డు బిల్లు వచ్చేటప్పుడు మూడు రకాల పేమెంట్ ఆప్షన్లు కనిపిస్తాయి. అందులో ఒకటి మినిమమ్ అమౌంట్ డ్యూ, పూర్తి మొత్తం, అదర్ అమౌంట్. ఏ నెలకాలనెల పూర్తి మొత్తం చెల్లిస్తే ఇబ్బంది లేదు. కానీ, బిల్లు మొత్తం కట్టకుండా ఆ నెల కొంత మొత్తం మాత్రమే చెల్లించడమే మినిమమ్ అమౌంట్ పేమెంట్ లేదా మినిమమ్ డ్యూ అంటారు. అన్ని బ్యాంకులు/ ఎన్‌బీఎఫ్‌సీలు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. చాలా వరకు బ్యాంకులు మొత్తం బిల్లులో 5 శాతం దీని కింద చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులను బట్టి ఈ మొత్తంలో స్వల్ప మార్పులుండొచ్చు. చాలామంది 'మినిమమ్' చెల్లిస్తే ఎలాంటి వడ్డీ పడదని అనుకుంటారు. అది వాస్తవం కాదు. కనీస చెల్లింపుల వల్ల పెనాల్టీలు, లేటు ఫీజుల నుంచి మాత్రమే మీకు ఊరట లభిస్తుంది. చెల్లించాల్సిన మొత్తానికి బ్యాంకు మీకు వడ్డీ విధిస్తుంది.

**పాత బంగారం మార్చినా జీఎస్టీ వసూళ్లు**

ఉదా: రవి అనే ఉద్యోగి మే నెలలో క్రెడిట్ కార్డుతో రూ.20 వేలు ఖర్చు చేశాడనుకుందాం. జూన్‌లో ఆ మొత్తం బిల్లు కట్టాల్సి ఉంటుంది. అయితే, ఆ నెల అతడి వద్ద డబ్బులు లేకుంటే మినిమమ్ బిల్లు కట్టేసి బయటపడొచ్చు. అంటే ఓ వెయ్యి రూపాయలు చెల్లిస్తే చాలు. ఆ తర్వాతి నెలలో రూ.19వేలతో పాటు దానికి బ్యాంకు విధించే వడ్డీ కలిపి చెల్లించాలి. ఆ నెల కూడా కొంత మొత్తం షాపింగ్ చేస్తే అది కూడా తర్వాతి నెల బిల్లింగ్‌లో చెల్లించాల్సి ఉంటుంది.

**'మినిమమ్' కడితే ఏం జరుగుతుంది?**

కనీస మొత్తం చెల్లించడం వల్ల ఆ నెల పెద్ద మొత్తంలో బిల్లు చెల్లింపు భారం తప్పుతుంది.

ం కనీస మొత్తం చెల్లిస్తే మీ అకౌంట్ రెగ్యులర్‌గా ఉంటుంది. అంటే మిమ్మల్ని బ్యాంక్ డిఫాల్ట్‌గా గుర్తించదు. స్వల్ప మొత్తం చెల్లించడం వల్ల బ్యాంకులు మీ నుంచి ఆలస్య రుసుములు వసూలు చేయవు.మినిమమ్ డ్యూ కడితే క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలకు 'డిఫాల్ట్' అనే సమాచారం వెళ్లదు. దీంతో ఆ మేర క్రెడిట్ స్కోరును కోల్పోకుండా ఉంటారు.నష్టాల విషయానికొస్తే.. కనీస మొత్తం చెల్లిస్తే బ్యాంకులు భారీ వడ్డీని విధిస్తాయి. చెల్లించాల్సిన మొత్తానికి దాదాపు 36 శాతం నుంచి 48 శాతం వరకూ వడ్డీని వసూలు చేస్తాయి.కొన్ని నెలల పాటు మీరు కనీస మొత్తం చెల్లించుకుంటూ పోతే వడ్డీతో పాటు అప్పుల భారం కూడా పెరిగిపోతుంది. దాన్ని తీర్చడానికి మరింత అప్పు చేయాల్సి రావొచ్చు. దీంతో అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కనీస మొత్తం చెల్లించడం, దానిపై మరికొంత మొత్తం వాడుకుంటూ వెళ్లడం వల్ల మీ క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో పెరిగిపోతుంది. దీనివల్ల క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడుతుంది.

ఏ నెలకానెల మీ క్రెడిట్ కార్డు రుణాన్ని వాయిదా వేసుకుంటూ వెళ్లడం వల్ల కొత్తగా రుణాలు, క్రెడిట్ కార్డులు పొందాలంటే కష్టంగా మారొచ్చు. మీకు రుణం జారీ చేయడం రిస్క్‌తో కూడుకున్నదని బ్యాంకులు భావించే ప్రమాదం ఉంది. క్రెడిట్ కార్డు ఉంటే మన చేతిలో అత్యవసర నిధి ఉన్నట్లే చాలా మంది భావిస్తుంటారు.



# ఏటీఎం కొత్త ఛార్జీలు..

ఏటీఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. ఏటీఎం విత్‌డ్రావల్ కొత్త ఛార్జీలు మే 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఉచిత పరిమితిని మించి చేసే ఏటీఎం లావాదేవాలపై ఛార్జీల పెంపునకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అనుమతి ఇచ్చింది. ఈ రుసుములో ఏటీఎం కొనుగోలు, నిర్వహణ, ఇతర బ్యాంకుల కస్టమర్లకు సేవలను అందించడానికి అయ్యే ఖర్చు కూడా ఉంటుంది.

**సవరించిన ఏటీఎం ఛార్జీలు ఇవే..**

మే 1 నుండి అమల్లోకి వస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, వినియోగదారులు తమ ఉచిత ఉపసంహరణ పరిమితిని దాటిన తర్వాత ప్రతి లావాదేవీకి రూ.2 అదనంగా రూ .23 చెల్లించాల్సి ఉంటుంది. ఇది గతంలో రూ .21 ఉండేది. దీన్ని 2022 నుంచి అమలు చేస్తున్నారు.

**ఉచిత లావాదేవీలు**


ఏటీఎం ఛార్జీల పెంపు ఉన్నప్పటికీ ఉచిత లావాదేవీ పరిమితుల్లో ఎలాంటి మార్పులు లేవు. సొంత బ్యాంకు ఏటీఎంలలో నెలకు 5 ఏటీఎం ట్రాన్సాక్షన్స్ ఉచితంగా చేసుకోవచ్చు. ఇక ఇతర బ్యాంకుల ఏటీఎంల విషయానికి వస్తే.. మెట్రో గరాల్లో అయితే 3 లావాదేవీలు, నాన్ మెట్రో నగరాల్లో 5 లావాదేవీలు ఉచితంగా చేసుకోవచ్చు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సిఫారసుల మేరకు ఆర్బీఐ సవరణలో భాగంగా ఏటీఎం ఫీజులను పెంచింది. నిర్వహణ ఖర్చులు పెరుగుతుండటంతో వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు, బ్యాంకులు ఈ పెంపునకు మొగ్గుచూపుతున్నాయి.

# బ్యాటరీల ఉత్పత్తిని ప్రారంభించిన సిగ్నీ ఎనర్జీ



హైదరాబాద్: విద్యుత్ వాహనాలు, ఎనర్జీ నిల్వ కోసం బ్యాటరీ ప్యాక్‌లను ఉత్పత్తి చేసే సిగ్నీ ఎనర్జీ తన ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)లోని ఇ-మొబిలిటీ వ్యాలీలో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది. తొలి దశలో భాగంగా 1,60,000 చదరపు అడుగుల్లో రూ.100 కోట్ల పెట్టుబడితో దీన్ని నిర్మించింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీఎంఓలో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈఓ జయేశ్ రంజన్ బుధవారం దీన్ని ప్రారంభించారు. సిగ్నీ వ్యవస్థాపకుడు, సీఈఓ వెంకట్ రాజారామన్ మాట్లాడుతూ ఈ కేంద్రం నుంచి అధిక నాణ్యత, సురక్షిత బ్యాటరీ ప్యాక్‌లను అందించబోతున్నట్లు వివరించారు. ప్రస్తుతం 4.8 గిగావాట్ అధిక సామర్థ్యంతో కూడిన బ్యాటరీ ప్యాక్‌ల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. రెండో దశ కోసం మరో రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు, 24 నెలల్లో ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. అప్పుడు మొత్తం సామర్థ్యం 10.8 గిగావాట్‌కు చేరుతుందన్నారు. రెండు దశల్లో కలిసి 1,000కి పైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం 1 గిగావాట్ ఆర్డర్లు వచ్చాయని పేర్కొన్నారు.

# కొత్త ఏఐ ఆధారిత ల్యాప్‌టాప్‌లు.. ఫీచర్లు..



హెచ్‌పీ తన తదుపరి తరం ఏఐ ఆధారిత ల్యాప్‌టాప్‌లను మార్కెట్‌లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌పీ ఎలైట్ బుక్, ప్రోబుక్, ఓమ్నీబుక్‌లను విభిన్న వ్యాపారాలు, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. వీటిలో సెకనుకు 40 నుంచి 55 ట్రిలియన్ కార్యకలాపాలను అందించగల డెడికేటెడ్ న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు (ఎన్‌పీయూ) ఉన్నాయని పేర్కొంది. ఏఐ కంప్యూటింగ్‌లో ఈ డివైజ్‌లు ముందంజలో ఉన్నాయని తెలిపింది.ఇంటెల్ కోర్ అల్ట్రా 200 వి సిరీస్, ఏఎండీ రైజెన్ ఏఐ 300 సిరీస్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ ఎక్స్ సిరీస్ చిప్‌లతో ఈ ల్యాప్‌టాప్‌లను తయారు చేసినట్లు సంస్థ చెప్పింది. తాజా ప్రాసెసర్లతో నడిచే ఈ ల్యాప్‌టాప్‌లు అడాప్టివ్ వర్క్‌లోడ్‌ను సర్దుబాటు చేసుకుంటూ రియల్ టైమ్ నాయిస్ క్యాన్సిలేషన్, వీడియో కాల్స్ సమయంలో ఆటో ఫ్రేమింగ్ వంటి ఆప్టిమైజేషన్లను అందిస్తాయని తెలిపింది.

# హైదరాబాద్‌లో 20 లక్షల చ.అ.లు పెద్ద సైజు ఆఫీసులే..

## గ్రేటర్‌లో క్యూ1లో 25 లక్షల చ.అ. లావాదేవీలు

## ఇందులో 20 లక్షలు పెద్ద సైజు ఆఫీసులే..


## సావిల్స్ ఇండియా నివేదిక వెల్లడి



స్థిరాస్తి రంగాన్ని కరోనా ముందు, తర్వాత అని విభజించక తప్పదేమో.. మహమ్మారి కాలంలో ఇంటిలో ప్రత్యేక గది, ఇంటి అవసరం ఎలాగైతే తెలిసొచ్చిందో.. ఆఫీసు విభాగంలోనూ సేమ్ ఇదే పరిస్థితి. కోవిడ్ అనంతరం ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రప్పించాలంటే ఆఫీసు స్థలం విశాలంగా ఉండక తప్పని పరిస్థితి. దీంతో విస్తీర్ణమైన కార్యాలయ స్థలాలకు డిమాండ్ పెరిగింది. హైదరాబాద్‌లో ఈ ఏడాది తొలి త్రైమాసికం (క్యూ1)లో 25 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. ఇందులో 80 శాతం స్థలం పెద్ద, మధ్య స్థాయి కార్యాలయాల వాటానే ఉన్నాయి. ఈ విభాగంలో 20 లక్షల చ.అ. స్పేస్ లీజుకు పోయింది. అత్యధికంగా 35 శాతం ఐటీ సంస్థలు, 17 శాతం ఫార్మా అండ్ హెల్త్ కేర్ సంస్థలు లీజుకు తీసుకున్నాయని గ్లోబల్ రియల్ ఎస్టేట్ అడ్వైజరీ సావిల్స్ ఇండియా నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది తొలి మూడు నెలల్లో దేశంలో కార్యాలయ స్థల లావాదేవీలు సరికొత్త శిఖరాలను అధిరోహించాయి. ఆరు ప్రధాన నగరాలలో క్యూ1లో 1.89 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ లీజుకు పోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ. 2020 తర్వాత ఈ స్థాయిలో ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరగడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముగింపు నాటికి ఆఫీసు స్పేస్ లావాదేవీలు 7.10 కోట్ల చ.అ.లకు చేరుతుందని అంచనా.

**సరఫరాలో 28 శాతం వృద్ధి..**

2025 క్యూ1లో ఆరు మెట్రో నగరాల్లో కొత్తగా మార్కెట్‌లోకి 86 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ సరఫరా అయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 28 శాతం అధికం. ఈ ఏడాది ముగింపు నాటికి కొత్తగా 8.15 కోట్ల చ.అ. స్థలం అందుబాటులోకి వస్తుందని అంచనా. లీజులలో వృద్ధి, సరఫరా కారణంగా ఈ త్రైమాసికం ముగింపు నాటికి ఆఫీసు స్పేస్ వేకన్సీ రేటు 15 శాతంగా ఉంది. ఇప్పటి వరకు దేశంలోని ఆరు మెట్రోలలో 80.62 కోట్ల చ.అ. గ్రేడ్%-%ఏ ఆఫీసు స్పేస్ అందుబాటులో ఉంది. ఈ ఏడాది ముగింపు నాటికి 87.91 కోట్ల చ.అ.లకు చేరుతుందని అంచనా. స్థూల ఆర్థికాభివృద్ధి, స్థిరమైన ధరలు, నైపుణ్య కార్మికుల అందుబాటు తదితర కారణాలతో ఐటీ, బ్యాంకింగ్, తయారీ రంగాలలో ఫ్లెక్సిబుల్ ఆఫీసు స్పేస్ లావాదేవీలు పెరగడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థల గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ) ఏర్పాటుతో ఆఫీసు స్పేస్ విభాగం మరింత వృద్ధి సాధిస్తుంది.




# మెటా ఏఐ యాప్ వచ్చేసింది..

కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను అందుబాటులోకి తీసుకురావడంలో టెక్ దిగ్గజాల మధ్య పోటీ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల యాజమాన్య సంస్థ మెటా తన ఏఐ సాధనానికి ఎట్టకేలకు మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. టెక్స్ట్ సంభాషణలు, వాయిస్ చాట్స్, ఇమేజ్ ఎడిటింగ్ వంటి ఫీచర్లను అందించే అధునాతన లామా 4 మోడల్‌తో నడిచే ఈ యాప్ ఆండ్రాయిడ్, యాపిల్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది.

**ప్రత్యేక ఫీచర్**

మెటా ఏఐ యాప్ ఒక ప్రత్యేకమైన డిస్కవర్ ఫీడ్‌ను పరిచయం చేసింది. అదే ఏఐతో యూజర్ల ఇంటరాక్షన్‌ను ప్రదర్శించే సోషల్ మీడియా-ప్రేరేపిత ఇంటర్‌ఫేస్. ఇది ఏఐ యాప్ ల్యాండ్ స్కేప్‌లో మొదటిది. సృజనాత్మక కంటెంట్‌ను సృష్టించడం నుండి సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం, కమ్యూనిటీ-ఆధారిత అనుభవాన్ని పెంపొందించడం వరకు ఇతరులు మెటా ఏఐని ఎలా ఉపయోగిస్తున్నారో ఈ ఫీచర్ ద్వారా తెలుసుకోవచ్చు. కేవలం టెక్స్ట్ మాత్రమే కాకుండా ఇమేజ్‌లను సైతం సృజనాత్మకంగా ఇందులో సృష్టించవచ్చు.

**వాయిస్ చాట్ కోసం ఎదురుచూపులే..**

ఈ యాప్ ప్రపంచవ్యాప్తంగా లాంచ్ అయినప్పటికీ బాగా ప్రాచుర్యం పొందిన వాయిస్ చాట్ ఫీచర్ మాత్రం భారత్‌లోని యూజర్లకు అందుబాటులో లేదు. ఇది ప్రస్తుతం ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ యునైటెడ్ స్టేట్స్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. భారత్‌తోపాటు యూఏఈ, మెక్సికో వంటి ఇతర ఈ మార్కెట్లకు వాయిస్ చాట్ ఫీచర్ ఎప్పుడు అందుబాటులోకి తెచ్చేది కంపెనీ వెల్లడించలేదు.భారత్ త్వరలో రే-బాన్ మెటా గ్లాసెస్‌ను పరిచయం చేస్తున్న క్రమంలో మెటా ఈ యాప్‌ను లాంచ్ చేసినట్లు తెలుస్తోంది. మెటా ఏఐ యాప్‌తో అనుసంధానించే ఈ స్మార్ట్ గ్లాసెస్, నావిగేషన్ నుండి రియల్ టైమ్ అనువాదాల వరకు వినియోగదారుల దైనందిన జీవితంలో ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయాన్ని అందిస్తాయి.

# టిడిపి సీనియర్ నేత పాలకొండరాయుడు కన్నుమూత

## ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రజల్లో సుస్థిర స్థానం

## రాయుడు మృతికి మంత్రుల సంతాపం



**అన్నమయ్య,(క్రైమ్ మిర్రర్):** అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు కన్నుమూశారు.. 80 ఏళ్ల పాలకొండరాయుడు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు విడిచారు.. రెండు రోజుల క్రితం అనారోగ్యపాలైన సుగవాసి పాలకొండరాయుడును బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.. ఒకసారి రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుగవాసి పాలకొండరాయుడు.. రాజకీయాలలో తనకంటూ ఓ స్థానం దక్కించుకున్నారు.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే గా పనిచేశారు.. పాలకొండరాయుడు మృతి విషయం తెలుసుకుని టీడీపీ శ్రేణుల, ఆయన అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో, రాయచోటి నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మరోవైపు, సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.. పాలకొండ రాయుడు మరణం పై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన మంత్రులు... పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబానికి, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు.. రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు.



# సిబిఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

## మరో ఏడాది పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్‌గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు. ఈ మేరకు డిఓపిటి త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2023, మే 25న సీబీఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ- సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కుడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైంది. తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డివోపిటి జాబితాను రూపొందించింది. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగింది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ- ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు- సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు. ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉంది. కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు. సుబోధ్ కుమార్ జైస్వాల్ స్థానంలో ఆయన 2023 మే నెలలో సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

## భయాందోళలకు గురైన ప్రజలు

**ఒంగోలు,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు- స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేసినట్టు స్థానికులు వెల్లడించారు.. అయితే, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం కాస్త తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది.. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు- కంపించినట్లు స్థానికులు వెల్లడించారు.. కాగా, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి. .

# దేవాలయాల్లో వరుస ఘటనలు

## భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు

## అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

# కారును ఢీకొన్న ట్రాక్టర్

## 8మంది దుర్మరణం

**పాట్నా,(క్రైమ్ మిర్రర్):** బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కతిహార్ జిల్లాలో కారు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గాయపడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. సోమవారం మధ్య రాత్రి బాధితులు పెళ్లి నుంచి తిరిగి వస్తుండగా సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులందరూ సుపాల్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు. సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలోని ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను వారు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో అందరూ పురుషులే ఉన్నారని కతిహార్ ఎస్పీ వైభవ్ శర్మ తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపామని, ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.

# సియుఇటి- యుజి పరీక్షలు వాయిదాకు మొగ్గు

న్యూఢిల్లీ,మే6(ఆర్ఎన్ఎ): సియుఇటి - యుజి పరీక్షలను వాయిదా వేయాలని నేషనల్ -టె-స్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) భావిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. షెడ్యూల్ ప్ర కారం ఈ పరీక్షలు మే 8 నుండి జూన్ 1 వరకు, భారత్ సహా వివిధ దేశాలలో పలు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది. సమన్వయ సమస్యల కారణంగా వాయిదా వేసినట్లు- సమాచారం.అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి వుందని ఆ వర్గాలు తెలిపాయి. యూనివర్సిటీ-ల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తుంది.నీట్ తర్వాత, దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద ప్రవేశపరీక్ష.

# కార్గో ఎయిర్‌పోర్టుతో విధ్వంసం

## ఆందోళనకు దిగిన ప్రజాసంఘాలు

**శ్రీకాకుళం,(క్రైమ్ మిర్రర్):** పచ్చటి ఉద్దానంలో విధ్వంసకర ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలను చేపట్టవద్దని రైతు, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. రాంపురం, భేతాళపురం, చీపురుపల్లి పంచాయతీలోని గ్రామాల రైతులకు సంఘీభావాన్ని ప్రకటించారు. గ్రామాలను పర్యటించి ఆందోళనలో ఉన్న బాధిత ప్రజలకు మద్దతును తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి చపర వెంకట రమణ, సీపీఎం కార్యదర్శి డి.గోవిందు, సీపీఐ ఎమ్మెల్ న్యూ డెమాక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాశ్, ఉపకార్యదర్శి వంకల మాధవ రావు, వంశధార సాధన కమిటీ- సభ్యులు కొర్ల హేమారావు , నల్ల అడ్డి మాస్టర్, జీడీ రైతాంగ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ వినోద్ మాట్లాడుతూ ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదని ప్రజలు తమ నిరసనలు తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని వారు కోరారు.మందస మండలం రాంపురం, గంగువాడ గ్రామాలలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ- అధ్యక్షుడు కొమర వాసు పిలుపు మేరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోర్ర రామారావు, ప్రజా కళ మండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవి, రంగం కళాకారులు కొనారి సూధన్ ఆధ్వర్యంలో కళజాతర కార్యక్రమం నిర్వహించి బాధిత రైతులకు బాసటగా నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలోని సుమారు 13 గ్రామాల ప్రజల భూభాగంలో గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని వారు కోరారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్ర తీరంలోని ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఎంపిక చేసి సుమారు 14 వందల ఎకరాల ప్రజల జీవనాధార భూముల్ని ప్రజల నుంచి కొనుగోలు చేసే యత్నాలకు పూనుకుంటు-న్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆమోదం లేకుండా ఈ కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ చర్యలను చేపట్టడం సరైందికాదని వారు విమర్శించారు. ఉద్దానంలోని రైతులు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ పోరాట బాటను పట్టారని తెలిపారు . ప్రజల భూములకు నష్టపరిహారాన్ని లెక్కించడానికి బదులు ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తున్నామనే స్పృహతో ప్రభుత్వం వ్యవహరించాలని సూచన చేశారు. ప్రజల ఆమోదంలేని ఇటు-వంటి నిర్మాణాలను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు-కు ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఇప్పటికే సంబంధిత గ్రామాల ప్రజలు ఉద్యమబాట పట్టిన వైనాన్ని గమనించే ప్రజా సంఘాలుగా మేము వచ్చామని వారన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు నాయకులు జోగి అప్పారావు, చిత్త.గున్నయ్య, ఎన్.పరుశురాం, మర్ల. సంతోష్, డా.వై.యస్.ఆర్.ఉద్యానవన యూనివర్సిటీ- బోర్డు మెంబెర్ బత్తిని లక్ష్మణ్, గుంటు-.లోకనాథం, గుంటు- రామస్వామి, జోగి రాజు, ఎల్.నారాయణతో పాటు- పెద్ద ఎత్తున గ్రామాల రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అటవీ భూములపై సమాధానం చెప్పండి

## సజ్జలను డిమాండ్ చేసిన సోమిరెడ్డి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూమలు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

# సరిహద్దుల్లో నేడు వాయుసేన మాక్ డ్రిల్స్

న్యూఢిల్లీ:భారత్-పాకిస్థాన్ సరిహద్దులో భారత వాయుసేన బుధవారం మాక్ డ్రిల్స్ మొదలు పెట్టనుంది. ఇందులో రఫేల్, మిరాజ్ 2000, సుఖోయ్-30 వంటి అన్ని రకాల యుద్ధవిమానాలు పాల్గొననున్నట్లు- వాయుసేన అధికారులు వెల్లడించారు. దాదాపు ఐదున్నర గంటలపాటు- ఇవి కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. దీంతో సరిహద్దు ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయనున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన మేరకు సంక్షోభ సమయంలో పౌరులు వ్యవహరించాల్సిన తీరుపై దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టనున్నారు. ఇదే సమయంలో భారత వాయుసేన కూడా రాజస్థాన్‌లోని అంతర్జాతీయ సరిహద్దులో భారీస్థాయిలో విన్యాసాలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పైలట్లకు ఇచ్చే సమాచారాన్ని వాయుసేన జారీ చేసింది. మరోవైపు శత్రుదేశం దాడులు చేస్తే సురక్షితంగా ప్రాణాలు కాపాడుకోవడంపై అవగాహన కల్పించేందుకు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 300 ప్రాంతాలను ఎంపిక చేశారు. వైమానిక దాడులు, బాంబు దాడులు జరిగితే ఎలా రక్షించుకోవాలో ప్రజలు, విద్యార్థులకు తెలియజేయనున్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి ఈ డ్రిల్స్ చేపడతారు.




# కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

## ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్

## ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి

**రాజన్నసిరిసిల్ల,(క్రైమ్ మిర్రర్):** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభ ుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు- గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి



హైదరాబాద్,మే6(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీమర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.



# ఆపరేషన్ సిందూర్

(మొదటి పేజీ తరువాయి)

అర్ధరాత్రి 1:44కు ఈ దాడులు జరిగినట్టు ఎక్స్‌లో అధికారికంగా పోస్ట్ చేసిన భారత సైన్యం. దాడి అనంతరం భారత్ మాతాకీ జై అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టిన రాజ్‌నాద్ సింగ్. అయితే దాడుల పై పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని రక్షణ శాక పేర్కొంది. ఈ దాడులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ.జపహల్గాం ఉగ్రదాడి భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లే విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం.

**మెరుపు దాడులపై స్పందించిన పాక్ ప్రధాని**

మరోవైపు భారత్ దాడులను పాక్ సైన్యం ధ్రువీకరించింది. పాక్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ స్పందించారు. పాక్‌లోని కొట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్టు పాక్ ఆర్మీ పేర్కొంది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని పేర్కొన్నారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని అన్నారు. ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. "మోసపూరిత శత్రువు పాకిస్థాన్‌లోని 5 ప్రాంతాల్లో దాడులు జరిపింది. ఈ చర్యలకు పాకిస్థాన్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాక్ సైన్యం వెంట దేశమంతా నిలబడి ఉంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాకిస్థాన్, ఆర్మీకి తెలుసు. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ దాడులను ఆయన యుద్ధ చర్యలను అని పేర్కొన్నారు. పాక్ ప్రధాని ప్రకటన తర్వాత.. సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం కాల్పులు మొదలుపెట్టింది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావారణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ -ఎ- మహ్మద్ స్థావరం ఉంది.

**భారత్ సైన్యం దాడులు జరిపిన ప్రాంతాలు ఇవే..**

భారత్ దాడులతో పాక్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లను 48 గంటల పాటు మూసివేసింది. భారత్ ప్రతీకార దాడుల చేపట్టిన అనంతరం భారత భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా భద్రతా సలహాదారు మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల సమాచారాన్ని ఆయనకు వివరించారు. దాడుల అనంతరం భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి ఎలాంటి ప్రతిస్పందన ఎదురైనా.. నిలువరించేందుకు సరిహద్దుల వెంట ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మోహరించాయి. బుధవారం ఉదయం 10.30 గంటలకు పాక్ ప్రధాని షరీఫ్ జాతీయ భద్రతా కమిటీతో సమావేశం కానున్నారు.

**స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్..**

పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇండియా, పాక్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని ఇరు దేశాలకు సూచించారు. "ఇది సిగ్గుచేటు విషయం. వారు దశాబ్దాలుగా ఘర్షణ పడుతున్నారు. దీనికి వీలైనంత తొందరగా ముగింపు పలకాలి. రెండు శక్తివంతమైన దేశాలు రోడ్డుపైకి వచ్చి కొట్టుకోవాలని ఎవరూ కోరుకోరు. భారత్, పాక్‌కు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి.

# మేం శాంతినే కోరుకుంటున్నాం

## చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం

## కాదనుకుంటే యుద్ధానికైనా సిద్ధమే

## మరోమారు నోరు పారేసుకున్న బిలావల్

**ఇస్లామాబాద్,(క్రైమ్ మిర్రర్):** పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలుచేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు.భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. యుద్ధంపై ఇష్టంతో కాదు, స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్లో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనని అంగీకరించాడు. అయితే, అది ముగిసిన అధ్యాయమని.. అది తమ చరిత్రలో ఒక దురదృష్ట భాగమంటూ పేర్కొన్నాడు. ఉగ్రవాదానికి పాక్ బాధిత దేశమని, దాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదన్నాడు. మరోవైపు భారత్‌కు వ్యతిరేకంగా భద్రతా మండలిలో తీర్మానం చేయించాలన్న పాక్ యత్నాలు మరోసారి బెడిసికొట్టాయి. ఫలితంగా దాయాదికే సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదురయ్యాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలని తేల్చిచెప్పాయి. పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను ప్రశ్నించాయి. అంతేకాదు.. మతం ఆధారంగా అమాయకులను చంపడంపై ఆందోళన వ్యక్తంచేశాయి. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించు కోవాలని పాకిస్థాన్‌కు చాలా దేశాలు ఇప్పటికే సలహా ఇచ్చాయి. అయితే వేటినీ ఖాతరు చేయకుండా యుద్ధ ప్రేలాపనలు పేలుతున్నారు.

# మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

**దుబాయ్,(క్రైమ్ మిర్రర్):** మనీలాండరింగ్ కేసులో దుబాయ్‌లో నివసిస్తున్న భారతీయ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి అక్కడి కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. షెల్ కంపెనీల నెట్‌వర్క్ ద్వారా మిలియన్ దిర్హామ్‌లను లాండరింగ్, అనుమానస్పద లావాదేవీలకు పాల్పడినందకు బల్వీందర్‌కు ఈ శిక్షపడింది. అంతేకాక.. ఈ ప్రముఖ వ్యాపారవేత్తకు 5లక్షల ఆఊఉ (రూ.1.14 కోట్లు-)తో పాటు- 150 మిలియన్ ఆఊఉ(రూ.344 కోట్లు-) జరిమానా విధించింది. ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత దేశం వదిలి పోవాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో సాహ్నితో పాటు-.. అతని కొడుకుతో కలిపి మరో 32 మంది ఉన్నట్లు- తెలుస్తోంది. ఇందులో కొందరు తప్పించుకుని తిరుగుతున్నట్లు- సమాచారం.

# ఆర్టీసీ సమ్మె వాయిదా



## ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ

## మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్టాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు-న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.